


ఆదివారం 31 మే 2026 పేజీలు : 10

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు




- సీఎస్ఆర్ నిధులను ప్రజా సంక్షేమానికి సమర్థవంతంగా వినియోగించాలి
- సి.ఎస్.ఆర్ నిధుల కేటాయింపు పై సంగారెడ్డి జిల్లా అధికారులు, పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి దామోదర రాజనర్సింహ

# విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బలోపేతానికి సమగ్ర చర్యలు

విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ



# యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి



నేటి తరం యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. పటాన్ చెరు మండలం భానూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పి పి ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి లాంచనగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్ లు సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడా స్ఫూర్తి యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

# గొప్ప పరిపాలన దక్షుడు ఛత్రపతి శివాజీ మహారాజ్





**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-సుల్తాన్ పూర్ లో 10 లక్షల రూపాయల సొంత నిధులతో శివాజీ విగ్రహావిష్కరణ**

**అమీన్ పూర్/ప్రజాజ్యోతి** నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాత అయిన చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప పరిపాలనదక్షుడని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామంలో 10 లక్షల రూపా యల సొంత నిధులతో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్ర హాన్ని వేలాది మంది ప్రజల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లా డుతూ ...శివాజీ మహారాజ్ గొప్ప పోరాట యోధుడు గానే కాకుండా గొప్ప పరిపాల నాదక్షుడుగా పేరు పొందా రని అన్నారు. చరిత్రలో గొప్ప నాయకులుగా కీర్తించబడ్డ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సంతోషకం`మన్నారు. వారి చరిత్రను, చేపట్టిన సంక్షేమ కార్య క్రమాలను నేటి తరానికి తెలియజేయడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో శివాజీ విగ్రహాల ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తు న్నామని తెలిపారు. యువత పెడదారి పట్టకుండా దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచులు పట్నం రాజు, భాస్కర్ గౌడ్, పాండు, సీనియర్ నాయకులు మల్లేష్, శ్రీకాంత్, శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గణేష్, గ్రామ పుర ప్రముఖులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి





**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**భానూరులో ఘనంగా ప్రారంభమైన పి పి ఆర్ వాలీబాల్ టోర్నమెంట్..**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** నేటి తరం యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. పటాన్ చెరు మండలం భానురు గ్రామంలో ఏర్పాటు చేసిన పి పి ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి లాంచనగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్ లు సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడా స్ఫూర్తి యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా క్రీడ మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులకు ప్రోత్సా హం అందిస్తున్నామని తెలిపారు. క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జాతీ య, అంత ర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని కోరా రు. ప్రతి విద్యార్థి తన రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడా పోటీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..లబ్ధిదారులకు

**అందించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి**

**కల్హే ర్ 30.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన చాకలి మొగులయ్య కు రూ.60, 000, మల్లొడ్డి వెంకటేశానికి రూ. 54,000. కీ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ఈ సాయం మం జూరైంది. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరసిం హారెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అలీ, ప్యాక్స్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్



:సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో కీలక మార్పు చోటుచేసుకుంది. జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ కే. లలితా దేవి ఈరోజు బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు చార్మినార్ జోన్ డిఎండ హెచ్ఓ గా సేవలందించిన ఆమె, బదిలీపై సంగారెడ్డి జిల్లాకు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆమె జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలోని వైద్య సేవలపై ప్రాథమికంగా చర్చించారు.

## మహిళా వారోత్సవాల ర్యాలీ. ఘనంగా నిర్వహించిన ఐ.కె.పి.సిబ్బంది ఆధ్వర్యంలో..ఏ. పి. ఎమ్.. వంశీ కృష్ణ




**కల్హే ర్. 30.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల్లో భాగంగా కల్హేర్ మండల కేంద్రంలో అన్ని గ్రామాల మహిళలు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసమే ప్రభుత్వం ఈ వారోత్సవాలు నిర్వహిస్తోందని వారు తెలిపారు. క్షేత్రస్థాయిలో మహిళా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి, మహిళలకు చైతన్యవంతం చేయడమే వారికి బ్యాంకింగ్ రంగం సేవారంగం చట్టాలపై అవగాహన తమకు తాము ఎలా రక్షించుకోవాలి తమ ఆరోగ్యం తమ కుటుంబం యొక్క రక్షణ వారికి కావాల్సిన కట్టుబాట్లు ఆడపిల్లలు ఉన్నట్లయితే వారికి కావాల్సిన కిషోర్ బాలిక సుకన్య విద్యా అవగాహన విద్యార్థులు ఉన్నత విద్యలో వార్డు తేలడానికి కావలసిన అర్హతలను గురించి వాళ్లు కష్టపడాల్సిన అవసరాల గురించి ఇలా ఎదుర్కాలి ఎందుకేదిగాలి ఇలా అన్ని రంగాలలో ఉండే మహిళలు మహిళ అభివృద్ధి వంటి అంశాలపై వారికివ అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఏబీఎన్ వంశీకృష్ణ.. మహిళా సమైక్య సభ్యురాలు తదితరులు.కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, మహిళలు . పాల్గొని మహిళ ర్యాలీని నిర్వహించడం జరిగింది.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు






### సీఎస్ఆర్ నిధులను ప్రజా సంక్షేమానికి సమర్థవంతంగా వినియోగించాలి
### సి.ఎస్.ఆర్ నిధుల కేటాయింపు పై సంగారెడ్డి జిల్లా అధికారులు, పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా, పారదర్శకంగా వినియోగించి సామాజిక అభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సీఎస్ఆర్ సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లాకు ఆయా పరిశ్రమల నుండి సి ఎస్ ఆర్ కింద ఎన్ని నిధులు వచ్చాయి,ఎంత ఖర్చు చేశాం, ఈ సంవత్సరం ప్రతిపాదనలు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్య సంస్థల మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను ప్రాధాన్యతతో కేటాయించాలని సూచించారు. జిల్లాలోని పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. జిల్లాలోని ఆయా అవసరాలను గుర్తించి, కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో వాష్ రూమ్స్ , కాంపౌండ్ వాల్స్ , కిచెన్ షెడ్స్, డైనింగ్ హాల్,డార్మెంటరీ , బెడ్స్, అదనపు క్లాస్‌రూమ్‌ల నిర్మాణం, ఫర్నిచర్, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య వసతుల కల్పనకు సీఎస్ఆర్ నిధులను ప్రాధాన్యతగా వినియోగించాలని మంత్రి తెలిపారు. సీఎస్ఆర్ ప్రతిపాదనల అమలు, పురోగతిపై సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ప్రతిపాదిత పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలోని పరిశ్రమలు సామాజిక అభివృద్ధిలో భాగస్వాములై ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. సీఎస్ఆర్ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై మంత్రి వారికి పలు సూచనలు చేసారు. ప్రజా ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, ఆర్డీవోలు, సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.


## విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

### ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బలోపేతానికి సమగ్ర చర్యలు
### విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మైనర్, మేజర్ మరమ్మత్తులు చేపట్టడంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం, పాఠశాల భవనాలకు ఆకర్షణీయమైన రంగులు వేయడం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలలను విద్యార్థులు చూసిన వెంటనే చదువుపై ఆసక్తి పెరిగేలా, పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలురు, బాలికల వసతి గృహాల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ భద్రత, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాలు మరియు ఇతర అవసరమైన వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బుధేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం ప్రారంభానికి సంబంధించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని మంత్రి ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విద్యాసంస్థలు, వసతి గృహాలు కీలక పాత్ర పోషిస్తున్నందున సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంగీత, పాండు , సంబంధిత శాఖల అధికారులు, ఆర్‌సీవోలు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి,టి జి ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మైనారిటీ అభ్యర్థులకు ఉచిత ఖూజా కోచింగ్. ప్రవేశ పరీక్ష జూన్ 15.



తెలంగాణ ప్రభుత్వం
జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ : సంగారెడ్డి
పత్రిక ప్రకటన

తేది :29-05-2026

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు UPSC – CSE- 2027 పరీక్ష కోసం 2026-2027 విద్యా సంవత్సరంలో (100) మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగును నిర్వహిస్తోంది. ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33% సీట్లు మరియు వికలాంగులకు 5% సీట్ల కేటాయించడం జరుగును.

హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు మాత్రమే ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవలెను, అభ్యర్థుల కుటుంబం యొక్క సంవత్సరపు ఆదాయం రూ. 5.00 లక్షల లోపు ఉండవలెను మరియు ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేయబడును.

యుపిఎస్సి (సిఎస్ఎటి -2027) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల నుండి తేది: 07-05-2026 నుండి 31-05-2026 వరకు ఆన్‌లైన్ http://cet.cgg.gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోగలరు. మరియు అన్ని జిల్లా కేంద్రము లో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల యందు తేదీ: 14-06-2026 న ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. మరియు ఇతర వివరాలకొరకు 040-23236112 నందు సంప్రదించగలరు.

కావున అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీస్ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని ద్వినియోగపర్చుకోగలరని.

**కల్హే ర్. 30.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖూజా–జూజు 2027 కోసం మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించనున్నారు. అర్హులైన డిగ్రీ పూర్తి చేసిన 315 ఫ్లైజా://ఎ్రఓ.ఎక్ష్వఫ్ర.ఫ్రఠ్వీజ.అఅ్ర/ఎతీవఱంలో దరఖాస్తు చేసుకోవచ్చు. కుటుంబ ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలి. జూన్ 14న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వ్యక్తి సదావకాశాన్ని ప్రతి ఒక్క మైనార్టీ విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## ప్రమాదకరంగా మారిన రక్షిత మంచినీటి ట్యాంకు మెట్లు.



**కల్హే ర్. 30.మే. ప్రజా జ్యోతి** కల్హేర్ (మండల్ కేంద్రం), బీబీపేట గ్రామ పంచాయతిలోని మిషన్ భగీరథ రక్షిత మంచినీటి ట్యాంకుకు పయనించ దానికి ఉపయోగించే మెట్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీని వల్ల ట్యాంకు పైకెళ్లి బ్లీచింగ్ వేసేందుకు లేదా నీటి శుద్ధి పనులు చేయడానికి వీలు ఉండక పోయింది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు, ఎటువంటి ప్రమాదం సంభవిస్తుందో తెలియక పోవడంతో మెట్లపైకి ఎక్కి శుభ్రపరిచే వారు గాయపడే ప్రమాదం ఉంది. ఈ కారణంగా ట్యాంకు నిర్వహణలో లోపాలు ఏర్పడి ప్రజలకు అపరిశుభ్రమైన నీరు సరఫరా అయ్యే భయం ఉందని వారు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. బీబీపేట గ్రామ పరిధిలోని ప్రజలు అధికారులు వెంటనే మెట్లను మరమ్మతు చేయాలని కోరుతున్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.

**అడిషనల్ కలెక్టర్ నగేష్**



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 30:** వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి, లేబర్ హమాలీలను పెంచాలని అడిషనల్ కలెక్టర్ నాగేష్ అధికారులను ఆదేశించా రు.శనివారం చిలిపిచేడ్ మండలంలోని గౌతపూర్ గ్రామ శివారులో దక్కన్ ఆగ్రో రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోదాంను సందర్శించారు.ఈ సందర్భంగా అడిషనల్ నగేష్ కలెక్టర్ మాట్లాడు తూ తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని నర్సాపూర్ లో రెండు గోదాములకు పంపిస్తామని, మిగతావన్నీ ఆగ్రో దక్కన్ గోదాం లోనే ధాన్యం బస్తాలను ఖాళీ ఇచ్చేస్తామన్నారు. లేబర్ ను పెంచి తొందరగా లారీ లో ఉన్న ధాన్యాన్ని ట్రాక్టర్ లో ఉన్న ధాన్యాన్ని దించుకోవాలని ఇన్చార్జ్ తహసిల్దార్ కు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ జహీర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరిత గతిన భూ సేకరణ జరగాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 30:** ఇండస్ట్రియల్ పార్క్ కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణ (ల్యాండ్ అక్విషన్) వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులతో శనివారం మెదక్ జిల్లా కలెక్టరేట్‌లోనీ మీటింగ్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ మధు, డిప్యూటీ జోనల్ మేనేజర్ , శ్రావతి, మేనేజర్ శ్రీవాణి, జిల్లా పరిశ్రమల కేంద్రం (డి ఐసీ ) అసిస్టెంట్ డైరెక్టర్ సంగీత లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణ (ల్యాండ్ అక్విషన్ ) వేగవంతం చేయాలన్నారు. భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులకు టీజీఐఐసీ జోనల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఒకరికి..పలుకుబడి మరొకరికి

### పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో పైరవీల పర్వం..

### డిప్యూటేషన్ నుంచి తిరిగి రావాల్సిన కార్యదర్శులకు అడ్డంకులు ఉన్నాయా..

### కలెక్టర్ జోక్యంతోనే న్యాయం జరుగుతుందా..



**కొండాపూర్ ప్రజా జ్యోతి** జిల్లాలో గ్రామపంచాయతీ కార్యదర్శుల సాధారణ బదిలీల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కొండాపూర్ మండలంలోని మల్కాపూర్, గొల్లపల్లి గ్రామపంచాయతీలకు సంబంధించిన కార్యదర్శుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. బదిలీల ప్రక్రియ నిబంధనల ప్రకారమే జరుగుతోందా.. లేక పలుకుబడులు, రాజకీయ ఒత్తిళ్లు ప్రభావం చూపుతున్నాయా.. అనే సందేహాలు వ్యక్తమ వుతున్నాయి. నాలుగు సంవత్సరాలకు పైగా ఒకే గ్రామపంచాయతీలో పనిచేసిన కార్యదర్శులను సాధారణ బదిలీల ద్వారా ఇతర ప్రాంతాలకు మార్చాలని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ క్రమంలో జిల్లావ్యాప్తంగా బదిలీలు నిర్వహించగా, గతంలో డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతాలకు వెళ్లిన కొందరు కార్యదర్శులు తమ అసలు స్థానాలకు తిరిగి రావాల్సి ఉంది. మల్కాపూర్, గొల్లపల్లి గ్రామపంచాయతీలకు సంబంధించిన కొందరు కార్యదర్శులు తమకు కేటాయించిన స్థానాల్లో చేరకుండా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మల్కాపూర్ గ్రామపంచాయతీలో ప్రస్తుతం డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి యూనియన్ నాయకుడు కావడంతో తన పలుకుబడిని ఉపయోగించి అదే గ్రామంలో కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని ప్రచారం జరుగుతోంది. గతంలో ఆ గ్రామాల్లో పనిచేసి డిప్యూటేషన్‌పై వెళ్లిన కార్యదర్శులు మాత్రం "నిబంధనల ప్రకారం తమ పోస్టింగ్‌లు తిరిగి ఇవ్వాల్సి ఉన్నప్పటికీ స్థానిక ఒత్తిళ్ల కారణంగా అధికారులు అమలు చేయడం లేదని" వాపోతున్నట్లు సమాచారం.బదిలీల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని అధికారులు ప్రకటించినప్పటికీ, కొన్ని గ్రామపంచాయతీల విషయంలో మాత్రం భిన్న పరిస్థితులు కనిపిస్తున్నాయని ఉద్యోగ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఒకవైపు సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర కార్యదర్శులను స్థానాలు మార్చగా, మరోవైపు కొందరికి మాత్రం ప్రత్యేక వెసులుబాట్లు కల్పిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**కలెక్టర్ జోక్యం కోరుతున్న ఉద్యోగులు**

ఈ వివాదంపై జిల్లా కలెక్టర్, పంచాయతీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి బదిలీల ప్రక్రియను మరోసారి సమీక్షించాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఎవరికి నిబంధనల ప్రకారం ఏ గ్రామపంచాయతీ కేటాయించబడిందో వారికి అదే పోస్టింగ్ అమలు చేసి, రాజకీయ జోక్యాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జహీరాబాద్- బీదర్ రహదారి పై ప్రమాదాలకు బాధ్యత ఎవరిది

**రోడ్డు విస్తరణలో ప్రభుత్వ వైఫల్యం**

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం**




**జహీరాబాద్, మే 30(ప్రజా జ్యోతి న్యూస్)**జహీరాబాద్ – బీదర్ ప్రధాన రహదారి పూర్తిగా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నది గుంతలు ఏర్పడి ప్రయాణం నరకంగా మారింది. తరచూ ప్రమాదాలు జరుగుతూ అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో ఈ రహదారిని విస్తరించి నాలుగు లేన్లుగా అభివృద్ధి చేస్తామని, పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా ఆధునీకరిస్తామని ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చింది అయితే ఆ హామీలు నేటికీ అమలు కాకపోవడానికి కారణం ఏమిటి . జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం,తెలంగాణ – కర్ణాటక రాష్ట్రాల మధ్య వాణిజ్య రవాణాకు ఈ రహదారి కీలక మైనది. ప్రతిరోజూ ఈ రోడ్డుపై వేలాది వాహనాల్లో ప్రజలు ప్రయాణిస్తున్నప్పటికీ అభివృద్ధి పనులు మాత్రం ముందుకు సాగకపోవడం ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనము. రోడ్డు విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఎక్కడ ఆగిపోయాయి నిధుల కొరతా అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రజల సమస్యల పట్ల పాలకుల ఉదాసీనతా ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతుంటే ప్రాణ నష్టం సంభవిస్తుంటే సంబంధిత శాఖలు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వాలు మౌనంగా ఉండడం బాధాకరం ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జహీరాబాద్ – బీదర్ రహదారి విస్తరణ పనులకు స్పష్టమైన కాలపట్టిక ప్రకటించి,తక్షణ మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని డిమాండ్. లేకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఈ సమస్యను రాష్ట్ర, జాతీయ స్థాయిలో తీసుకెళ్తామని హెచ్చరించారు. హామీలు ఇవ్వడం కాదు, వాటిని అమలు చేయడం పాలకుల బాధ్యత. రహదారి అభివృద్ధిలో జరిగిన జాప్యానికి, ప్రజల ప్రాణనష్టానికి బాధ్యులెవరో ప్రజలు గుర్తించాలనీ అన్నారు.

# చెరువులోని "నల్ల మట్టి (బంగారం)"పై రాజకీయాల కలయిక

**రైతు పొలాలకు వెళ్లాల్సిన నల్లమట్టి ఇటుక బట్టీలకు..!**
**నాడు వ్యతిరేకించిన వారే నేడు అనుమతుల పక్షాన..**
**సెటిల్మెంట్లకు అడ్డగా కొండాపూర్.**
**కొండాపూర్ పెద్ద చెరువులో నల్లమట్టి తరలింపుపై గ్రామంలో చర్చ**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని కొండాపూర్ పెద్ద చెరువులో నల్లమట్టి తవ్వకాలు, తరలింపులు ప్రస్తుతం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రైతు పొలాలకు ఉపయోగపడే సారవంతమైన నల్లమట్టిని వ్యాపార పరంగా ఇటుక బట్టీలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలతో కొందరు వ్యాపారులు సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందినట్లు చెబుతూ భారీ ఎత్తున మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువులో నీరు ఉన్నప్పటికీ చెరువు అంచులు, ప్రాంతాల నుంచి హిటాచీల సహాయంతో మట్టిని తవ్వి పెద్ద టిప్పర్లలో లోడ్ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. గత ఏడాది ఇదే చెరువులో నుంచి వందలాది ట్రిప్పుల నల్లమట్టి అక్రమంగా తరలించారనే విమర్శలు వచ్చాయి. అప్పట్లో దీనిని వ్యతిరేకించిన నాయకులే ఇప్పుడు అనుమతులకు మద్దతు ఇవ్వడం గ్రామస్థులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

**నిబంధనలు పాటిస్తున్నారా..**

నల్లమట్టి తవ్వకాల కోసం మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు నిర్దిష్ట నిబంధనలతో అనుమతులు జారీ చేస్తాయి. మీటరు లేదా నిర్ణీత లోతు వరకు మాత్రమే తవ్వాలని, చెరువు నిర్మాణానికి ఎటువంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన షరతులు ఉంటాయి. అయితే ప్రస్తుతం జరుగుతున్న తవ్వకాలు అనుమతుల పరిధిలోనే జరుగుతున్నాయా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

అనుమతుల ప్రకారం ప్రతి ట్రిప్పర్‌కు వే బ్రిడ్జి ద్వారా బరువు నమోదు చేయడం, రోజువారీగా ఎంత మట్టి తరలించారో సంబంధిత శాఖలకు వివరాలు సమర్పించడం తప్పనిసరి. ఈ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందా లేదా అనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**రాజకీయాలకు అతీతంగా ఒక్కటైన నాయకులు..**



గ్రామ రాజకీయాల్లో ఎప్పుడూ పరస్పర విభేదాలతో కనిపించే నాయకులు నల్లమట్టి వ్యవహారంలో మాత్రం ఒకే వేదికపై కనిపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నాడు చెరువును కాపాడాలని పోరాడిన నాయకులే నేడు పంచాయతీ తీర్మానాలు ఇచ్చి మట్టితరలింపుకు మార్గం సుగమం చేశారనే ఆరోపణలు గ్రామంలో చర్చకు దారి తీశాయి. "గ్రామ అభివృద్ధి కోసమే అనుమతులు ఇచ్చాం" అని నాయకులు చెబుతుండగా, "రైతులకు ఉపయోగపడే నల్లమట్టిని వ్యాపార వస్తువుగా మార్చేశారు" అని కొందరు గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ప్రజల్లో అనుమానాలు. ఒక ట్రిప్పర్ నల్లమట్టికి రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు ధర పలుకుతోందని సమాచారం. ఈ నేపథ్యంలో నల్లమట్టి తరలింపులో రాజకీయ, వ్యాపార ప్రయోజనాలు ఉన్నాయా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అనుమతుల షరతులు పూర్తిగా అమలవుతున్నాయా, లేక నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయా అన్న విషయంపై సంబంధిత శాఖలు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**నాడు కోపం,నేడు ప్రేమ పై హైలెట్**

"నాడు నల్లమట్టి తరలింపును అడ్డుకున్న నాయకులే... నేడు అదే చెరువులో నుంచి నల్ల బంగారాన్ని వ్యాపారంగా తరలించేందుకు అనుమతులు ఇవ్వడం కొండాపూర్ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది.

## "సూచిక బోర్డే శాపం.. రాత్రైతే మృత్యుపాశం"

"ప్రమాదం ఇక్కడుంది.. పట్టించుకునే నాథుడేడీ?"
"హైవేపై హెచ్చరికలే.. మరమ్మతులు శూన్యం"
**తవ్వి వదిలేసిన రోడ్డు - నిత్యం ప్రమాదాలతో వాహనదారుల బెంబేలు**

**అల్లాదుర్గం మే 30 (ప్రజాజ్యోతి)** జాతీయ రహదారి అధికారులు, సిబ్బంది రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించడంలో చూపుతున్న శ్రద్ధ, రోడ్ల మరమ్మతుల్లో చూపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా మారితే కేవలం సూచిక బోర్డులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని వాహనదారులు మండిపడుతున్నారు. అల్లాదుర్గం మండలం పరిధిలోని 161 జాతీయ రహదారిపై రాంపూర్ వద్ద పరిస్థితి దారుణంగా ఉంది. ఇక్కడ రోడ్డు తీవ్రంగా కుంగిపోయి,వాహనదారులకు మృత్యుకుహరంలా మారింది. ఆరు నెలల క్రితం రోడ్డు కుంగిన చోట అధికారులు కొంత మేర పనులు చేశారు. అయితే ఇంకా పనులు పూర్తి కాకుండానే, సూచిక బోర్డులను నగర రోడ్డుపైనే పెట్టి అధికారులు మమ అనిపించారు.ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ఆరు నెలలు దాటుతున్నా పనులు మాత్రం ప్రారంభించలేదు. కనీసం రోడ్డు తవ్వి, సూచికలు పెట్టి అలాగే వదిలేశారు. ఇది జాతీయ రహదారి ప్రస్తుత దుస్థితి.



**రాంపూర్ వద్ద ప్రమాదకరంగా రహదారి**

అల్లాదుర్గం మండలం రాంపూర్ గ్రామం వద్ద రోడ్డుకు ఇరువైపులా రహదా రి కుంగిపోయింది. దీంతో వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురై ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్నారు. సూచిక బోర్డులను నగర రోడ్డుపైనే పెట్టి అధికారులు చేతులు దులుపుకున్నారు. పనులు పూర్తి చేయకుండా గత ఆరు నెలల నుంచి సూచిక బోర్డులు పెట్టి వదిలేశారు. రాత్రి వేళల్లో ఈ బోర్డులు సరిగ్గా కనిపించక, ఆ సూచికలే ప్రమాదాలకు కారణమవుతున్నాయని వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే, హైవే రోడ్డు నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ప్రయాణికులు మండిప డుతున్నారు."ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని" వాహనదారులు కోరుతున్నారు.జాతీయ రహదారుల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి,యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేసి ప్రయాణికుల ప్రాణాలకు భరోసా కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉరివేసుకొని గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య



**అల్లాదుర్గం మే 30 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. చెట్టుకు ఉరి వేసుకొని గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని ముసలాపూర్ గ్రామంలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం 25-నుండి 30 సంవత్సరాల మధ్య ఉన్న వ్యక్తి మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉందని, నాలుగైదు రోజుల క్రితం సంఘటన జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## జాతీయ రహదారి పక్కనే టిఫిన్ సెంటర్లో...

**- తినడానికి వాహనాలు నిలిపోవడంతో భారీగా ట్రాఫిక్ జాం పలు ప్రమాదాల గురవుతున్న వ్యక్తులు**
**- సంబంధిత శాఖకు నెలవారి మామూలే అంటున్నా నెటిజనులు**



**మనోహరాబాద్, మే 30 ) ప్రజా జ్యోతి )** జాతీయ రహదారిపై టిఫిన్ సెంటర్ల ఏర్పాటు చేయడంతో వాహనాలు రోడ్డుపై నిలపడంతో వచ్చే పోయే వాహనాలకు ఇబ్బందులు కలుగుతూ ప్రమాదాల గురవుతున్నారు. కూచారం, జాతీయ రహదారి పక్కన ఓ మిల్స్ సెంటర్ ఏర్పాటు చేయడంతో మేడ్చల్ వైపు నుంచి వస్తూ వాహనాలు పారిశ్రామిక ప్రాంతానికి రాంగ్రోట్లో రావడంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు విమర్శిస్తున్న ప్రమాదాలను అరికట్టలేకపోతున్నారని పలువురు వాపోతున్నారు. ఇక్కడే మిల్స్ సెంటర్ ఉండటంతో వాహనాలు జాతీయ రహదారిపై పార్కింగ్ చేయటంతో తరచు ప్రమాదాల గురవుతున్నామని పలు వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. ఇది ఇలా ఉంటే కళ్ళకల్, నుంచి మనోహరాబాద్ వరకు జాతీయ రహదారి చుట్టుపక్కల టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఇబ్బందులను భరించలేక పోతున్నామని వాహనదారులు గోడు వెలబోసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ జాతీయ రహదారి పక్కల ఉన్న టిఫిన్ సెంటర్లను దూరంలో ఉండేలా చూడాలని పలువురు వాహనదారులు వాపుతున్నారు.

# జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య సేవలు అందించాలి



**14-15 ఏళ్ల బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకోవాలి**

**కంకోల్, సింగితం పీహెచ్‌సీలు, సంగారెడ్డి నర్సింగ్ కళాశాలను ప్రారంభానికి సిద్ధం చేయాలి.....**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రజలకు 90 శాతం వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులు మినహా రోగులను ఇతర ప్రాంతాలకు రిఫర్ చేసే పరిస్థితి రాకుండా వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలు, ఓపీ, ఐపీ, ప్రసవాలు, వివిధ విభాగాల సేవలు, మేజర్ శస్త్రచికిత్సలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, అవసరమైన వసతులు, డిజిటల్ హెల్త్ కార్డు పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించి, ప్రతి రోగికి సకాలంలో మెరుగైన చికిత్స అందించడం వైద్య సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు.జిల్లాలో 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలని, జిల్లా విద్యాశాఖ అధికారి, సంక్షేమ అధికారి, మహిళా సంఘాల ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో అర్హులైన ప్రతి బాలికకు వ్యాక్సిన్ అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.కంకోల్, సింగితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలు, సంగారెడ్డి నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పూర్తయిన నేపథ్యంలో వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్ ఆసుపత్రిలో అదనంగా మరో సీటీ స్కానర్ అవసరమని మంత్రికి వివరించగా, వెంటనే మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. అలాగే జిల్లాలో ప్రస్తుతం తొమ్మిది ఆర్‌బీఎస్‌కే బృందాలు మాత్రమే ఉన్నాయని, మరో మూడు బృందాలు అవసరమని కోరగా, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖకు చెందిన అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి , ఏరియా ఆసుపత్రుల వైద్యులు, వివిధ కార్యక్రమాల అధికారులు, సంబంధిత విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే అల్లుడికి ట్రాఫిక్ ఉల్లంఘనలా...

ఇదేమి అంటూ ప్రశ్న

క్లికాని అబ్బాయిలూ మీకో ముఖ్యమైన గమనిక.. మీకు పిల్లనివ్వబోయే మామ మీ ఉద్యోగం, ఆస్తి, అలవాట్ల గురించి మాత్రమే కాదు.. మీపై ట్రాఫిక్ చలానాలు ఉన్నాయో కూడా తెలుసుకుంటున్నారు. మీరు ఉంటున్నది నిజమే.. తాజాగా కాకినాడకు చెందిన ఓ వ్యక్తి తనకు కాబోయే అల్లుడి గురించి ఆరా తీస్తే.. అతడిపై ట్రాఫిక్ చలానాలు ఉన్నాయా, లేదా కూడా ఆరా తీశఆరు.సాధారణం ఆడపిల్లకు పెళ్లి సంబంధాలు చూసే సమయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకుంటారు. పెద్దవాళ్లు చెప్పినట్లుగా అటు ఏడు తరాలు, ఇటు ఏడు తరాల సంగతి పక్కన పెడితే.. అబ్బాయి గుణగణాలు, అలవాట్లు వంటి అంశాలను తెలుసుకునే ప్రయత్నం కచ్చితంగా చేస్తుంటారు. కొంతమంది అబ్బాయి జీతం ఎంత, ఆస్తి ఎంత అని కూడా ఆరా తీసేవాళ్లు ఉంటారు. తమ బిడ్డ భవిష్యత్ బావుండాలనే ఉద్దేశంతోనే అమ్మాయి తల్లిదండ్రులు ఇలా అబ్బాయి గురించి ఎంక్వైరీ చేస్తుంటారు. కానీ కాకినాడ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి మాత్రం అలా కాదు.. తనకు కాబోయే అల్లుడి గురించి ఆరా తీసేందుకు.. విచిత్రంగా యువకుడు నడిపే బైక్, కారుపై ఏవైనా చలానాలు ఉన్నాయి అంటూ ఆరా తీశారు. నేరుగా సీఐ దగ్గరకు వెళ్లి కాబోయే అల్లుడి గురించి అడిగి తెలుసుకున్నారు.కాకినాడలోని రాయుడుపాలెనికి చెందిన ఓ వ్యక్తి కూతురికి పెళ్లి చేద్దామని ఓ సంబంధం చూశారు. ఈ క్రమంలో తనకు కాబోయే అల్లుడి గురించి తెలుసుకోవాలనుకున్నారు. కాకపోతే ఆయన ఆ యువకుడి గుణగణాలు తెలుసుకోవడంతో పాటుగా కాస్త వినూత్నంగా ఆలోచించారు. తనకు కాబోయే అల్లుడు ట్రాఫిక్ నిబంధనలు ఎలా పాటిస్తున్నాడా.. వాహనాలు ఎలా నడుపుతున్నాడో తెలుసుకోవాలనుకున్నారు. రెండు రోజుల కిందట కాకినాడ భానుగుడి దగ్గర విధుల్లో ఉన్న ట్రాఫిక్-2 సీఐ డి రామారావును ఆయన కలిశారు. తనకు కాబోయే అల్లుడికి ఓ కారు, ఓ బైక్ ఉందని.. వాటి రిజిస్ట్రేషన్ నంబర్ల వివరాలు సీఐకి ఇచ్చారు. ఈ రెండు వాహనాలపై ఏమైనా చలానాలు ఉన్నాయేమో చెక్ చేయాలని కోరారు. ఒకవేళ ఈ వాహనాలపై చలానాలు ఉంటే కనుక తన కుమార్తెను ఇచ్చి పెళ్లి చేయనని సీఐతో చెప్పారు. ఆయన చెప్పిన మాటతో సీఐ కూడా అవాక్కయ్యారు.సీఐ రామారావు వెంటనే స్పందించి.. ఇలా ఎందుకు చేస్తున్నారు, కాబోయే అల్లుడి వాహనాలపై చలానాల గురించి ఎందుకు ఆరా తీస్తున్నారని ఆయనను అడిగారు. తన భార్య చనిపోయిందని.. తనకు ఒక్కగానొక్క కుమార్తె ఉందన్నారు. ఆమెను అల్లారుముద్దుగా పెంచుకున్నానని.. ఆమెకు పెళ్లి చేసే సమయంలో, అన్నీ చూసుకోవాలి కదా అన్నారు. అన్ని వివరాలు తెలుసుకున్న తర్వాతే ఆ అబ్బాయి చేతిలో పెట్టాలని అనుకుంటున్నానన్నారు. ఇలా ఆ తండ్రి కూతురిపై ఉన్న ప్రేమను వ్యక్తపరిచారు. తనకు కాబోయే అల్లుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా తాను భావిస్తానన్నారు. అప్పుడు తన కుమార్తెను బాగా చూసుకుంటాడని తనకు నమ్మకం ఉంటుందని సీఐ రామారావుతో చెప్పారు.వెంటనే సీఐ రామారావు కూడా చాలా పాజిటివ్‌గా స్పందించారు. ఆయన

## మీనాక్షి నటరాజన్‌తో భేటీపై క్లారిటీ ఇచ్చిన జగ్గారెడ్డి




**(ప్రజా జ్యోతి) దాదాపు 6-7** నెలల తర్వాత AICC తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిశాను నేను స్వయంగా ఫోన్ చేసి అపాయింట్‌మెంట్ కోరగా, ఆమె సమయం ఇచ్చారు. దాదాపు 10 నిమిషాల పాటు మాత్రమే భేటీ జరిగింది. ఈ సమావేశానికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని స్పష్టం చేస్తున్నాను. మీడియాలో వస్తున్న ఊహాగానాలకు ఎలాంటి ఆధారం లేదు. ఏదైనా నిర్ణయం తీసుకోవడం కోసం లేదా ఫిర్యాదులు చేయడం కోసం నేను వెళ్లలేదు. పార్టీ సీనియర్ నాయకుడిగా ఇన్‌చార్జ్‌ను మర్యాదపూర్వకంగా కలవాలనే ఉద్దేశంతో వెళ్లాను. గ్రామ స్థాయి నుంచి హైదరాబాద్ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలందరినీ ఒక టీమ్‌గా సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని సూచించాను. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని చర్చించాం. సీఎం రేవంత్ రెడ్డి, గాజుల అధ్యక్షుడు చేపడుతున్న కార్యక్రమాలకు అదనపు బలం చేకూర్చేలా పని చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాను. రాబోయే 6 నెలల నుంచి ఏడాది కాలం పార్టీకి అత్యంత కీలకమని చెప్పాను. ఎన్నికల సంవత్సరం సమీపిస్తున్నందున ఇప్పటి నుంచే మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించాను. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎవరైనా పార్టీ వ్యవస్థలో మిస్ అయ్యుంటే వారిని గుర్తించి కలుపుకుపోవాలని కోరాను. చాలామందికి పదవులు వచ్చినప్పటికీ కొందరు కార్యకర్తలు, నాయకులు ఇంకా గుర్తింపు కోసం ఎదురుచూస్తున్నారని చెప్పాను. కార్పొరేషన్ చైర్మన్ పదవులు, ఇతర నామినేటెడ్ పోస్టులు ఇచ్చిన తర్వాత కూడా కొందరు పార్టీ కార్యకర్తలు వ్యవస్థకు దూరంగా ఉన్నారని ప్రస్తావించాను. నేను వ్యక్తులపై ఫిర్యాదులు చేసే అలవాటు లేని వ్యక్తిని ఎవరిపైనా వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయలేదు, ఎవరి పేర్లు కూడా ప్రస్తావించలేదు.. నాకు అవసరం లేదు ఇది పూర్తిగా సాధారణ పార్టీ వ్యవహారాలపై జరిగిన చర్చ మాత్రమే. కాంగ్రెస్‌లో విభేదాలు, చర్చలు, వాదోపవాదాలు సహజమని పేర్కొన్నాను కాంగ్రెస్‌లో నాయకులు ప్రజల సమస్యలు, తమ వర్గాల ప్రతినిధిత్వం కోసం మాట్లాడతారని చెప్పాను. కాంగ్రెస్ పార్టీ సంస్కృతి చర్చలు, భిన్నాభిప్రాయాలకు అవకాశం ఇవ్వడమేనని వివరించాను. కాంగ్రెస్‌లో అభిప్రాయ భేదాలు ఉండటం అసాధారణం కాదని, వాటిని అతిగా అర్థం చేసుకోవద్దని మీడియాకు సూచించాను..నా భేటీపై అనవసర రాజకీయ అర్థాలు తీయవద్దు

## ఐటీసీ సహకారంతో చెరువుల పునరుద్ధీకరణ...

సర్పంచ్ నూకల రాము యాదవ్...



**మనోహరబాద్ మే 30 ప్రజా జ్యోతి....** ఐటీసీ సంస్థ సహకారంతో గ్రామంలో చెరువు కట్ట మరమ్మత్తులు ప్రారంభం చేసినట్లు సర్పంచి రామ్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భం గా ఆయన శని వారం నాడు ఐటీసీ సంస్థ సహకారతో చెరువు కట్ట మరమ్మత్తులు ప్రారం భం చేశారు. గ్రామంలో ఉన్న నిరు ద్యో గులకు వికలాం గులు కూడా ఐటీసీ సంస్థ ద్వారా లబ్ధి చేకూరు తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఐటీసీ సంస్థ ప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మా ధాన్యం తేమ చూడండి సారూ .. తహసీల్దార్ ఆఫీస్ ముందు బస్తాలతో రైతులు

**నెన్నెల :** కాంగ్రెస్ సర్కార్ పాలనలో రైతన్నలకు తిప్పలు తప్పడం లేదు. ఆరుగాలం పండించిన పంటను అమ్ముకుందామంటే కష్టాలు తప్పడం లేదు. అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సారూ మా వడ్లు కాంట చేసి ఇరవై రోజులయింది.. కాంట అయిన బస్తాలను లారిలో ఎక్కించండి అంటే సదరు డీసీఎంస్ నిర్వాహకుడు, అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదేందీ అని అడిగితే కాంట చేసిన బస్తాలను మరలా వడ్లను కింద పోసి తేమ చూసిన తర్వాతే కాంట చేయాలని అంటున్నారని మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గొల్లపల్లికి చెందిన రైతులు మెండే కిష్టయ్య, కాల్వ రాజాం, బండి రమేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారంతా శనివారం తాసిల్దార్ కార్యాలయం ముందు బస్తాలు తీసుకు వచ్చి వారి ఆవేదనను తహసీల్దార్ శ్రీనివాస్‌కు చెప్పుకున్నారు. సారు వాళ్లు పట్టించు కోవడం లేదు మీరన్నా మా వడ్లను తేమ చూసి పంపండి.. అంటూ వేడుకున్నారు. పలుకుబడి ఉన్న వాళ్ళవి తేమ కూడా చూడడం లేదని తమ వడ్లు ఎండలకు ఎండి తేమ 9 వరకు వచ్చిందని రైతులు చెప్పారు. మే 10న కాంట అయిన బస్తాలను ఖాళీ చేయమంటే ఎలా సారు. మళ్లీ కాంట చేస్తే హమాలీ ఛార్జీలు మా

## తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) వైపు యువత చూపు

# 'పాంచజన్యం' నినాదంతో భారీగా చేరికలు

**సంగారెడ్డిలో జోరందుకున్న పార్టీ పతిష్ఠత**

**వచ్చే నెల 7న జిల్లాకు పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత రాక**

**తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు.. యువత భారీగా తరలిరావాలని కలబ్ గుర్ దయాకర్ రెడ్డి పిలుపు**



**ప్రజా జ్యోతి సంగారెడ్డి ప్రతినిధి:** రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త ప్రత్యామ్నాయంగా అవతరించిన 'తెలంగాణ రక్షణ సేన' (టిఆర్ఎస్) పార్టీ వైపు సంగారెడ్డి జిల్లా యువత భారీగా ఆకర్షితులవుతోంది. పార్టీ ఆవిర్భావ సమయం నుంచి ప్రజల్లోకి బలంగా వెళ్తున్న సిద్ధాంతాలు, ముఖ్యంగా ఐదు ప్రధాన ఎజెండాలతో కూడిన "పాంచజన్యం" నినాదం నియోజకవర్గంలోని యువతీ యువకులను విశేషంగా ప్రభావితం చేస్తోంది.సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ కలబ్ గుర్ దయాకర్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే నియోజక ́వర్గవ్యాప్తంగా వందల సంఖ్యలో యువకులు, స్థానిక నాయకులు పార్టీలో చేరుతుండటంతో క్షేత్రస్థాయిలో టీఆర్ఎస్ (రక్షణ సేన) శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.యువతను కదిలిస్తున్న 'పాంచజన్యం' ఎజెండా సమాజంలో సమూల మార్పులే ధ్యేయంగా పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రకటించిన 'పాంచజన్యం' ప్రణాళికే తమ పార్టీకి శ్రీరామరక్ష అని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఈ ఎజెండాలోని ప్రధానాంశాలు: ఉచిత విద్య: నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన చదువును ఉచితంగా అందించడం. ఉచిత వైద్యం: సామాన్యుడికి కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తేవడం. యువత ప్రోత్సాహం: నిరుద్యోగ నిర్మూలన, స్వయం ఉపాధి, యువతకు రాజకీయ, సామాజిక రంగాల్లో పెద్దపీట వేయడం. రైతు ప్రోత్సాహం: అన్నదాతకు అన్ని విధాలా అండగా ఉంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం. సామాజిక న్యాయం: అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, ప్రాధాన్యత కల్పించడం. ఈ ఐదు సూత్రాల ఎజెండా యువతలో సరికొత్త ఆశలను రేకెత్తిస్తోందని, అందుకే స్వచ్ఛందంగా పార్టీ కండువా కప్పుకోవడానికి ముందుకు వస్తున్నారని ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే నెల 7న సంగారెడ్డికి 'కల్వకుంట్ల కవిత' తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వచ్చే నెల (జూన్) 7వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని 'తెలంగాణ తల్లి' విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు. పార్టీ అధికారికంగా ఏర్పాటైన తర్వాత జిల్లాలో జరిగే మొదటి కీలక కార్యక్రమం కావడంతో స్థానిక నాయకత్వం దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి పిలుపు అధినేత్రి కవిత పర్యటనను పురస్కరించుకుని సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ కలబ్ గుర్ దయాకర్ రెడ్డి స్థానిక కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ అస్తిత్వం, సామాజిక న్యాయం కోసం పుట్టిన మన తెలంగాణ రక్షణ సేన పార్టీకి సంగారెడ్డి గడ్డ ఎప్పుడూ అండగా ఉంటుంది. వచ్చే నెల 7న జరిగే తెలంగాణ తల్లి విగ్రహ పూలమాలాలంకరణ కార్యక్రమానికి నియోజకవర్గంలోని యువత, విద్యార్థులు, రైతులు మరియు సామాజిక శక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలి.' సంగారెడ్డి నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో, టీఆర్ఎస్ (రక్షణ సేన) పార్టీలోకి జరుగుతున్న ఈ వలసలు మరియు అధినేత్రి రాక రాబోయే రోజుల్లో ఎలాంటి మార్పులకు నాంది పలుకుతుందోనని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేడిఆర్ యువసేన నాయకులు గోపాల్ రెడ్డి మరియు మనోజ్ రెడ్డి పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాలపై అధికారుల ఆకస్మిక తనిఖీ





**రైతులకు బిల్లు తప్పనిసరి.. డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు**

**వెల్దుర్తి- మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 30 :** మాసాయిపేట మండల కేంద్రంలోని అగ్రోస్ ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి వి కవిత, చేగుంట ఎస్ఐ చైతన్య రెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ పత్రాలు, బిల్లు బుక్స్, విత్తనాలు మరియు ఎరువుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. విక్రయాల నిర్వహణ, నిల్వల వివరాలు, రికార్డుల నిర్వహణపై అధికారుల బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎరువులు, విత్తనాల విక్రయాల్లో ఎలాంటి అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు జరిగినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, బిల్లులపై రైతుల సంతకాలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రోజు స్టాక్ బోర్డు, ధరల పట్టికలను నవీకరించి ప్రదర్శించాలని, పారదర్శకంగా వ్యాపారం నిర్వహించాలని డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

"రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యం... అక్రమాలకు తావులేకుండా ప్రత్యేక నిఘా" అని అధికారులు తెలిపారు

# బాలికల గొంతుకకు వేదికగా మాక్ పార్లమెంట్

**మన హక్కులు -- మన గొంతు” నినాదంతో మాక్ పార్లమెంట్ నిర్వహణ**

**సభాపతులుగా, మంత్రులుగా మారిన విద్యార్థినులు**

**హక్కులు, భద్రత, విద్య అంశాలపై విద్యార్థుల చర్చలు**

**స్నేహ కార్యక్రమంలో బాలికల చురుకైన భాగస్వామ్యం**

**ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపు**

**స్నేహ కార్యక్రమంలో ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్ ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన స్నేహ కార్యక్రమం (మాక్ పార్లమెంట్) జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**







**మెదక్ (ప్రజాజ్యోతి) మే 30:** ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ ఉద్దేశ్యం అనిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం, బాలల హక్కులు, బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, సామాజిక సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెం పొందించేం దుకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ – గ్రామీణా భివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్నేహ సంఘాల సభ్యుల మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. జిల్లాలోని వివిధ మండలాాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రజా ప్రతినిధుల పాత్రలను పోషిస్తూ, ప్రజాస్వా మ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షం గా నిర్వహించారు. సభా నిర్వహ ణ, చర్చలు, ప్రశ్నోత్తరాల ద్వారా తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తప ీరిచారు. మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివా హాల నిర్మూ లన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల భద్రత, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, పోషకాహా రం, తాగునీరు, పారి శుద్ధ్యం వంటి అంశాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతా ల్లో బాలికల విద్యాభివృద్ధికి మరిన్ని అవకా శాలు కల్పించాలని, పాఠశాలల్లో పరిశు భ్రమైన మరుగుదొడ్లు, సురక్షిత వాతా వరణం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించా రు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని విద్యార్థులు కోరారు. ప్రతి బాలుడు విద్యను పొందే హక్కు కలిగి ఉన్నందున చిన్నారులను పనుల్లో నిమగ్నం చేయకుండా పాఠశాలల్లో చేర్పించేం దుకు సమాజం బాధ్యత వహించాలని అభిప్రాయ పడ్డారు. బాలికల భద్రతకు సంబంధించి పోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వంటి అంశాలపై మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించా రు. సోషల్ మీడియా వినియో గంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ వేధింపులు లేదా మోసాలు ఎదురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్‌ను సంప్రదిం చాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగా హన కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణా లను పెంపొందించు కోవాలన్నారు. ప్రజా స్వా మ్య వ్యవస్థపై అవగాహన పెంపొం దించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయో గపడతా యని పేర్కొన్నారు. యుక్త వయసు బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందే ఈ స్నేహ సంఘాలు అని, ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సంఘాలు ఏర్పాటు అయ్యా యన్నారు. బాలికల రక్షణ, సంరక్షణ కింద బాల్య వివాహాల నిర్మూల నకు 1098 చైల్డ్ లైన్ నంబర్ లో సంప్ర దిం చాలని, ఇంట్లో ఏమైనా సమస్య తలెత్తి తే సఖి సహాయ కేంద్రం 181, పోలీస్ 100 కు డయల్ చేయాలని, అలాగే రాష్ట్రంలో గుట్కా, పొగాకు, ఉందని, అలాంటి అలవాట్లకు ఎవరైనా బానిస అయితే, విక్రయాలకు ఎవరైనా పాల్పడితే ఈగల్ బృందం 1908 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని కోరారు. పాఠశాలల్లో తరగతి గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి వాటి గురించి ఈ స్నేహ సంఘాలు చర్చించా లని, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు. పాఠశాలలు , కళాశాలల్లో బాలికల భద్ర తకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోక్సో (పోక్సో) చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, బాలల రక్షణకు సంబం ధించిన ఇతర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల న్నారు. ఏవైనా వేధింపులు, హింస (లేదా) భద్రతా సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే ఫిర్యాదు చేసే విధంగా ప్రోత్సహించా లన్నారు. విద్యార్థుల్లో మంచి నడవడి, నైతిక విలువలు, పరస్పర గౌరవ భావన పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బాలికలు విద్య, ఆరోగ్యం, భద్రతతో పాటు నాయక త్వ లక్షణాలను పెంపొందిం చుకోవాలని, తమ భవిష్యత్తును తామే నిర్మించుకునే స్థాయికి ఎదగాలని సూచించారు. జీవితంలో ఏ రంగాన్ని ఎంచుకున్నా కష్టపడి పనిచేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. సాధికారత అంటే కేవలం ఉద్యోగం (లేదా) ఆర్థిక స్వావలంబన...

## బీఆర్ఎస్ కౌన్సిలర్ కాసర్ల పద్మకు సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ కన్నీటి నివాళి

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మకు మున్సిపల్ కౌన్సిల్ కన్నీటి నివాళి అర్పించింది. ఈ మేరకు శనివారం సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. గుండెపోటుతో బీఆర్ఎస్ కౌన్సిలర్ కాసర్ల పద్మ శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మున్సిల్ కౌన్సిల్ సమావేశంలో మొదటగా కౌన్సిలర్ కాసర్ల పద్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతి కౌన్సిల్‌కు తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. కౌన్సిలర్ పద్మ సంతాపకంగా సమావేశాన్ని నిర్వహించి అనంతరం సమావేశాన్ని జూన్ 3వ తేదీకి వాయిదా వేశారు.

## ఉద్యాన పంటల రైతులకు సబ్సిడీపై “డ్రిప్ ఆటోమేషన్” సాంకేతికత అందజేత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె.బంగ కోటేశ్వర్**

**చుంచుపల్లి, మే 30 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉద్యాన పంటల రైతులకు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ శుభవార్త అందించింది. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తున్న రైతులకు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు “డ్రిప్ ఆటోమేషన్” సాంకేతికతను సబ్సిడీపై అందించనున్నట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె. బంగ కోటేశ్వర్ తెలిపారు. డ్రిప్ ఆటోమేషన్ వ్యవస్థ ద్వారా రైతులు మొబైల్ ఫోన్ లేదా కంట్రోల్ యూనిట్ సహాయంతో నీటి పారుదల వ్యవస్థను సులభంగా నియంత్రించవచ్చు. దీంతో నీటి వినియోగం తగ్గడంతో పాటు విద్యుత్, శ్రమ, సమయం ఆదా అవుతాయని చెప్పారు. నేలలోని తేమ స్థాయిని బట్టి ఆటోమేటిక్‌గా నీటి సరఫరా జరిగే విధంగా ఈ వ్యవస్థ పని చేస్తుందన్నారు. ఈ పథకం కింద ఒక హెక్టారు విస్తీర్ణానికి డ్రిప్ ఆటోమేషన్ యూనిట్ ధర రూ.40,000గా నిర్ణయించారు. ఇందులో రైతులకు 55 శాతం సబ్సిడీగా రూ.22,000 అందించగా, మిగిలిన 45 శాతం అంటే రూ.18,000 రైతులు భరించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈ సబ్సిడీని =ఖవ్/ాణవీజ పథకాల ద్వారా అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఆసక్తి గల రైతులు తమ సమీప ఉద్యాన శాఖ కార్యాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## ఇల్లెందు మున్సిపల్ కార్యాలయం ముందు టీయూసీఐ ధర్నా

**ఇల్లెందు మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్**

**ఇల్లెందు :** ఇల్లెందు మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ టీయూసీఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. శనివారం ఇల్లెందు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ సాధారణ సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, టీయూసీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు మృతుల కుటుంబాలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికులుగా అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న నలుగురు కార్మికులు అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. దీంతో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, కమిషనర్ శ్రీకాంత్.. మృతుల కుటుంబాలు, యూనియన్ జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలిని, కౌన్సిల్ సమావేశం చాంబర్‌కు పిలిపించి చర్చలు జరిపారు. ఇటీవల చనిపోయిన కార్మికుల కుటుంబాల నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరగా చైర్మన్, కమిషనర్ నాలుగు రోజులు టైం

## ఆ మూడు తప్పు... వైసీపీ టార్గెట్ 172

**విజయవాడ**

వైసీపీ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధపడుతోంది. నిన్న తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో సమన్వయకర్తలతో సమావేశం అయ్యారు జగన్మోహన్ రెడ్డి. ఎట్టి పరిస్థితుల్లో ఏకగ్రీవాలకు ఒప్పుకునేది లేదని.. ఏకంగా నియోజకవర్గ ఇన్చార్జిలపై వేటు పడుతుందని హెచ్చరించినంత పని చేశారు. అయితే అక్కడే ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు.. బాధ్యతలు చూస్తున్న తమపై కాదు.. ఆ కీలక నియోజకవర్గాలపై దృష్టి పెట్టండి అన్నట్టు అంతర్గత చర్చల్లో చెబుతున్నారు వైసీపీ నేతలు. ముఖ్యంగా చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం, లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి, పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో కనీసం వైసిపి ఉనికి లేదు. నేతల జాడలేదు. ముందుగా అక్కడ పని చూడండి అన్నట్టు వైసిపి నేతల సూచన ఉంది. గత రెండేళ్లలో ఆ మూడు నియోజకవర్గాల్లో వైసిపి చేసిన కార్యక్రమం అంటూ లేకపోవడం విశేషం.వై నాట్ కుప్పం అంటూ సౌండ్ చేశారు వైసీపీ నేతలు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా కుప్పంను గెలిచేస్తాం అంటూ పెద్ద ఎత్తున ప్రకటనలు చేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటివారు పెద్దదిక్కుగా మారిపోయారు. తన పుంగనూరు విడిచిపెట్టి మరి కుప్పం పై ఫుల్ ఫోకస్ పెట్టారు. భరత్ అనే నేతకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. చంద్రబాబును సొంత నియోజకవర్గంలో అడుగుపెట్టనీయలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క పదవి కూడా వదలకుండా అంతా తీసుకున్నారు. అభివృద్ధి పనులు కూడా పగబట్టి మరీ చేశారు. కానీ కుప్పం ప్రజలు మాత్రం మళ్లీ చంద్రబాబునే పట్టం కట్టారు. ప్రస్తుతం అక్కడ వైసిపి ఇన్చార్జిగా ఉన్న భరత్ జాడలేదు. వైసిపి కార్యక్రమాలు జరగడం లేదు. పట్టించుకునే నాధుడు కూడా అక్కడ లేడు.ఇక మంగళగిరి విషయానికి వస్తే లోకేష్ మానియా నడుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి లోకేష్ వినూత్న తరహాలో ముందుకు వెళ్తున్నారు. మంగళగిరి నియోజకవర్గాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్నారు. ఎంతలా అంటే ప్రతి కుటుంబానికి మేలు జరిగేలా. 2019లో ఓడిపోయిన తర్వాత సొంత ఖర్చుతో అభివృద్ధి చేసి చూపించారు. ఇప్పుడేమో ప్రభుత్వపరంగా చేసి చూపిస్తున్నారు. గతంలో ఉన్న వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి జాడలేదు. మొన్న పోటీ చేసిన మహిళా నేత కనిపించడం లేదు. పైగా అక్కడ మాజీ మంత్రి ఒకరు లోకేష్ పట్ల అనుకూల ప్రకటనలు చేస్తున్నారు.పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు లేవు. మొన్నటి ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని శపథం చేశారు ముద్రగడ పద్మనాభం. అయితే ఓడించలేక తన పేరు మార్చుకున్నారు ముద్రగడ పద్మనాభ రెడ్డి గా. మరోవైపు మాజీ ఎమ్మెల్యే పెండ్యం దొరబాబు సైతం జనసేనలోకి వచ్చేసారు. పవన్ కళ్యాణ్ పై పోటీ చేసిన వంగా గీత ఆచూకీ లేదు. కనీసం అక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు లేవు. ఈ మూడు చోట్ల ముందు చూడండి.. తరువాత మాట్లాడండి అన్నట్టు ఉంది వైసీపీ నేతల వ్యవహార శైలి.

గుడివాడలో నాని చేతులెత్తేశారా....

మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడ నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. రెండు రోజుల క్రితం వైఎస్ జగన్ తో జరిగిన సమావేశంలో పాల్గొన్న కొడాలి నాని గుడివాడకు మాత్రం వెళ్లలేదు. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత కొడాలి నాని గుడివాడకు దూరమయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. గుండెకు శస్త్ర చికిత్స జరగడం కొడాలి నాని హైదరాబాద్ కు మాత్రమే పరిమితమయ్యారు. ఏదైనా పోలీస్ స్టేషన్ కు రావాల్సినప్పుడే గుడివాడకు వస్తున్నారు తప్పించి అంతకు మించి ఆయన ప్రత్యేకంగా గుడివాడ వచ్చి వైసీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనలేదు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంత వరకూ గుడివాడలో కార్యకర్తలతో భేటీ కూడా జరపలేదు.కొడాలి నాని మాత్రం గుడివాడలోని తన ముఖ్య అనుచరులతో టచ్ లోనే ఉన్నారు.

# తాండాల అభివృద్ధికి మళ్లి కేసీఆరే రావాలి

## సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి.











**మెదక్ నిజాంపేట్ (ప్రజాజ్యోతి ) మే 30 :** గిరిజన తండాలను ప్రత్యేక పంచాయతీలుగా చేసిన ఆధనేత కేసిఆర్ ఆ తాండల అభివృద్ధి కోసం మళ్ళీ రావాలని మాజీ డిప్యూటీ స్పీకర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. నిజాంపేట్ మండలంలోని బచ్చురాజ్‌పల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన సేవాలాల్ మహారాజ్, దుర్గా భవాని అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేడుకల్లో భాగంగా గిరిజన మహిళలు నిర్వహించిన సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి గిరిజన మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యాల్లో పాల్గొని సందడి చేశారు. నృత్య ప్రదర్శనకు గ్రామస్థులు, యువత హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.అనంతరం సేవాలాల్ మహారాజ్, దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు ఆనందంగా ఉండాలని, వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. తాండాలను గ్రామపంచాయ తీలుగా మార్చి స్వయం పాలనకు అవకాశం కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని తెలిపారు. రానున్న రోజుల్లో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పద్మా దేవేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు,సుధాకర్ రెడ్డి, నందిగామ, నిజాంపేట పిఏసిఎస్ చైర్మన్ బాపురెడ్డి, నిజాంపేట, రజక్ పల్లి నస్కల్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాగరాజు,వెంకటేష్,దుర్గయ్య, మాజీ ఎంపీపీ సంపత్, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు అబ్దుల్ అజీజ్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బజారు రంజిత్ గౌడ్, మాజీ సర్పంచ్ గోపరి నరసింహులు, మాజీ ఎంపిటిసి పున్న వెంకటస్వామి, బి ఆర్ ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, లచ్చపేట రాములు, వెంకటేశం, నరేందర్ నాయక్, శివలింగం, నగేష్, మంగ్య నాయక్, లక్ష్మీ నరసింహులు కొమురయ్య బండారి తిరుమల్, రాజుగౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## మే నెలలో తలనీలాల రికార్డు

**తిరుమల**

తిరుమలలో తలనీలాల సమర్పణలో ఏటికేడు కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. మే నెలలో గతంలో ఎన్నడూలేని విధంగా అత్యధిక మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నట్లు టీటీడీ వెల్లడించింది. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది మే నెలలో రికార్డు స్థాయిలో తలనీలాల సమర్పణ జరిగినట్లు తెలిపింది. అలాగే భక్తుల రద్దీకి అనుగుణంగా కళ్యాణకట్టల వద్ద ఏర్పాట్లు చేశామని.. పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించింది.తిరుమల శ్రీవారికి తలనీలాలు సమర్పించే భక్తుల సంఖ్య ప్రతీ సంవత్సరం పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలోనే మే నెలలో కొత్త రికార్డులు నమోదు చేసింది. గత సంవత్సరాల కంటే 2026 మే నెలలో అత్యధిక మంది భక్తులు తలనీలాలు సమర్పించడం విశేషం. ఈ నేపథ్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా టీటీడీ ఏర్పాట్లు చేపట్టి, నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. ఇక ఈ ఏడాది మే నెలలో 14,43,063 మంది భక్తులు తిరుమల శ్రీవారికి తమ తలనీలాలు సమర్పించుకున్నారు. 2024 మే నెలలో 10,65,729 మంది భక్తులు, 2025 మేలో 10,18,370 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకుంటే.. ఈ ఏడాది మే నెల కొత్త రికార్డులు నమోదు చేసింది.మరోవైపు ఇటీవల వేసవి సెలవులు, వారాంతపు రద్దీతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. మే 18వ తేదీ నుంచి మే 23వ తేదీ వరకు వరుసగా ఆరు రోజుల పాటూ రోజూ 50 వేల మందికిపైగా భక్తులు తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరీ ముఖ్యంగా మే 23వ తేదీ ఒక్కరోజే 57,580 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తలనీలాల సమర్పణకు ఎక్కువ సమయం పట్టకుండా టీటీడీ ఏర్పాట్లు చేసింది.ప్రధాన కళ్యాణకట్ట సహా పీఏసీ-1, పీఏసీ-2, పీఏసీ-3, పీఏసీ-5, జీఎన్సీ, హెచ్‌వీసీ, సప్తగిరి, నందకం, కౌస్తుభం, శ్రీవేంకటేశ్వర, శ్రీ పద్మావతి విశ్రాంతి గృహాలతో పాటుగా మొత్తం 11 మినీ కళ్యాణకట్టలు భక్తులకు అందుబాటులో ఉంచినట్లు టీటీడీ తెలిపింది. మొత్తం 1152 మంది క్షురకులు, అందులో 269 మంది మహిళా క్షురకులు భక్తులకు సేవలు అందిస్తున్నట్లు వెల్లడించింది. ఒక్కొక్కరు తమ 6 గంటల షిఫ్టులో 40 మందికి సేవ చేస్తారని తెలిపింది. మరోవైపు భక్తుల రద్దీకి అనుగుణంగా 250 మంది సిబ్బందికి అదనంగా విధులు కేటాయించినట్లు వెల్లడించింది.మరోవైపు తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులు కళ్యాణకట్టను అత్యంత పవిత్రంగా భావిస్తుంటారని.. అందుకే భక్తులకు ఇబ్బందులు కలగకుండా కళ్యాణకట్టలో పరిశు